పల్లవి.		వర వేంకటేశుడు వర్ధిల్ల అందించే,
శారద పుత్రునికి శుభము శుభము .		||వర||

అనుపల్లవి.	మంగమ్మ నాధుడు మంగళము అని యిచ్చె,
మంగళా శాసనము శుభము శుభము.		||వర||

1. ఆయు రారోగ్యములు, అష్టలక్ష్మీ కృపలు,
తోయజాక్షి యిచ్చె శుభము శుభము,
వేయి నామముల వెన్నుడు మీకిచ్చె,
మాయని సంతసము శుభము శుభము.		||వర||

2. మోహనా కారుడు మంగమ్మ పతి యిచ్చె,
యిహ పర భాగ్యములు శుభము, శుభము,
స్నేహ , కరుణా శీలి, శ్రీనివాసుడు యిచ్చె,
సహన, శాంతి, ఖ్యాతి శుభము, శుభము.		||వర||

3. చోడవరపు వారి అష్టమ బిడ్డకు,
నేడు, నిన్న, రేపు శుభము, శుభము
మేటి విద్యలలో మింటి కెగసిన మీకు ,
దీటుగ అన్నింట శుభము, శుభము.		||వర||

4. అమ్మ సీతమ్మ, శేఖరుల బిడ్డకు,
కామితార్ధములతో శుభము శుభము,
కొమ్మ రేణుక - మీ, కన్న బిడ్డలకు,
కొమ్మని హరి యిచ్చె శుభము, శుభము.		||వర||

**రమాకాంతరావు చాకలకొండ**
**M.Sc, MA, M.Com, M.Tech, M.Tech(IT), MBA, MCA, M.Phil, PGDM, PG Dip IR&PM**

Date: శనివారం, 21 సెప్టెంబర్ 2013